పత్రికా ప్రకటన -1

రంపచోడవరం అక్టోబరు 5,2017.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదీనంలోని విభిన్న ప్రతిభావంతులైన వికలాంగులు మరియు సీనియరు సిటిజన్స్ కార్పోరేషన్‌లో ఎముకలలో(ఆర్తోపెడిక్) ఎక్కువ శాతము వికలాంగత్వం ఉన్న వికలాంగుల కొరకు మూడు చక్రాల వాహనాలు మరియు బ్యాటరీతో నడిచే మూడు చక్రాల వాహనాల మంజూరుకై ఈనెల 16వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఐటిడిఎ పి.ఓ.ఎ.ఎస్. దినేష్‌కుమార్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎపిడిఎఎస్‌సిఎసి.ఎపి.జిఒవి.ఇన్ వెబ్ సైట్ నందు ఈనెల 16లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఐటిడిఎ పరిధిలో, సబ్ ప్లాన్ మండలాలల్లో ఎముకలకు సంబంధించిన వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తిచేసిన ధరఖాస్తు ఫారాల ప్రింటు అవుట్‌లను ఐటిడిఎ కార్యాలయములో సమర్పించాలని కోరారు. .పి.జి, ప్రోఫెషనల్ కోర్సు చదువుచున్న విద్యార్థినీ, విద్యార్థులు మరియు 10వ తరగతి ఉత్తీర్ణులు అయిన వారు స్వయం ఉఫాధిదారులుగా స్కీమునందు లబ్దిపొందులకు అర్హులు అని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

పత్రికా ప్రకటన.2

రంపచోడవరం అక్టోబరు 5,2017.

వాల్మీకి రచించిన రామాయణం నిత్యజీవన పారాయణమని, ఆధ్యాత్మిక సంపదని, రామాయణ రచన చేసిన వాల్మీకి మహర్షి దన్యజీవని మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక వాల్మీకిపేట నందు వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళులరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రామాయణ కావ్యాన్ని అనేక మంది రచయితలు వ్రాసినప్పటికీ వాల్మీకి రచించిన రామాయణం ఒక ప్రామాణిక ఇతిహాస గ్రంథంగా మన్ననలు పొందిందన్నారు. రామాయణం కుటుంబ వ్యవస్థ విశిష్టతను చాటిచెబుతోందన్నారు. రామాయణ ంలో పాత్రలన్నీ నిత్యజీవితంలో ఎక్కడో ఒకచోట దర్శనమిస్తూనే ఉంటాయన్నారు. రామాయణంలో సమస్యలు చెప్పడమేకాకుండా వాటికి పరిష్కారమార్గాలను సైతం వాల్మీకి మహర్షి చూపించారన్నారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం మంచి పరిణామమని ఆయన అన్నారు.వాల్మీకి రామాయణాన్ని పాటించడంతోపాటు వాటిని భావితరాలు ఆచరించేలా గిరిజనులు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. రామాయణాన్ని 23 వేల శ్లోకాలుగా రచించారని, ప్రతిగిరిజనుడు వాల్మీకి రామాయణం గురించి తెలుసుకొవాలని సూచించారు. వాల్మీకి రామాయణం ప్రపంచంలో చాలా దేశాలలో వాల్మీకి రామాయణాన్ని ఆచరిస్తున్నారన్నారు. గిరిజనులు ప్రకృతిని ఆరాదించేవారని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొండ ప్రాంతాలలో నివశించేవారికి బ్రిటీష్‌కాలములో సర్వే చేసి గిరిజనులుగా గుర్తించడం జరిగిందన్నారు. వాల్మీకి ఎటువంటి చదువులు చదవకపోయిన ఋషుల జ్ఞానోదయంతో బ్రహ్మదేవుడు ఆజ్ఞతో వాల్మీకి రామాయణాన్ని వ్రాయడం గొప్పవిషయమన్నారు.

విశ్రాంత ఉద్యోగి కోరా జయరాజు, దూడ స్మిత్, బి దేవుడురాజు, వై.భూచక్రం, గచ్చా ఆనంద్, బొండ్ల వరప్రసాద్, గొర్లె సత్యనారాయణ, గచ్చా భూషణం,పి.జగ్గారావుదొర, కనిగిరి దుర్గాప్రసాద్,ఎం.కృష్ణ, గొర్లె భవానీశంకర్, ఎం.చినరాజు, జి.శ్రీను, జి.రమాదేవితదితరులు పాల్గొన్నారు పురోహితులు వాల్మీకి రామాయణాన్ని వివరించారు.. పోటోలు 2.